# ఆకట్టుకున్న ప్రదర్శనలు

**ఏలూరు విద్యా విభాగం, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ఎ.సర్వేశ్వరరావు బహుమతులు అందజేశారు.

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలు ఆకట్టుకున్నాయి. డాక్టరేట్ పొందిన కళాశాల పూర్వ విద్యార్థులు తూము ఉదయ్ భాస్కర్, పెంకి తిరుపతిరావు, పూసా చిరంజీవి వివిధ అంశాలు, పరిశోధనలపై వెబినార్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ టీకే విశ్వేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. గీతాంజలి కళాశాలలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి తదితరులు పాల్గొన్నారు.

**దెందులూరు, న్యూస్‌టుడే:** దెందులూరు మండలంలోని కొవ్వలి, గోపన్నపాలెం ఉన్నత పాఠశాలల్లో సీవీ రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపన్నపాలెంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

**గణపవరం, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు రూపొందించిన పలు వైజ్ఞానిక నమూనాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో పి.శేషు వారిని అభినందించారు.



సైన్స్ నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ఉంగుటూరు: ప్రాజెక్టులను పరిశీలిస్తున్న విద్యార్థులు

**నిడమర్రు, న్యూస్‌టుడే:** పత్తేపురం ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాజిక్‌షో విద్యార్థులను ఆకట్టుకుంది. హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ వారిచే రాష్ట్రస్థాయి నేషనల్ ఇంటిగ్రిటీ అవార్డు పొందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కె.సుబ్బరాజును ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కైకలూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** ఓరియంటల్ జడ్పీ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ అడవికృష్ణ పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించారు.




కైకలూరులో..

**మండవల్లి, న్యూస్‌టుడే:** మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. తహసీల్దార్ జనార్దన్, ఎంపీడీవో మల్లీశ్వరి, సర్పంచి యూన్నీ పాల్గొని విద్యార్థులకు బహుమతులందించారు.

**కలిదిండి, న్యూస్‌టుడే:** కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అడపా సుబ్రహ్మణ్యం రామన్ ఆవిష్కరణల గురించి వివరించారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ నమూనాలకు బహుమతులు అందజేశారు.

**భీమడోలు, న్యూస్‌టుడే:** భీమడోలు ఉన్నత, అన్నేవారిగూడెంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు వివిధ రకాల సైన్సు ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కళాశాల సీడీసీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆళ్ల నానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. సీడీసీ కార్యదర్శి రఘుబాబు కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం తనవంతు విరాళంగా రూ.50 వేలు అందజేసినట్లు ప్రధానాచార్యుడు గిరిబాబు తెలిపారు. కార్యక్రమంలో అజయ్‌కుమార్, వి.వెంకటరావు, ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న చేదోడుతో దర్జీలకు అండ.. ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే:** జగనన్న చేదోడు పథకం దర్జీలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు పత్తేబాదలోని టైలర్స్ సంక్షేమ భవనంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి నాని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దర్జీల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఏలూరు నియోజకవర్గంలో 1179 మంది దర్జీలు జగనన్న చేదోడు పథకం ద్వారా రూ.3.50 కోట్ల లబ్ధి పొందారన్నారు. నగర మేయర్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు సుధీర్‌బాబు, శ్రీనివాస్, వైకాపా నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, నాయకులు ఎస్ఎంఆర్ పెదబాబు, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

## జెండాల పంపిణీకి చర్యలు

**దెందులూరు, న్యూస్‌టుడే:** ఉగాది పండగ సందర్భంగా దెందులూరులో ఇంటింటా జెండాలు పంపిణీ చేయడానికి రామదండు ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. టీఆర్ అండ్ డీ నర్సింగ్ కళాశాల ఆవరణలో సుమారు నాలుగు వేల జెండాలు తయారు చేస్తున్నారు.

**పబ్లిక్ నోటీసు**

గౌరవ జిల్లా ప్రధాన న్యాయస్థానము,
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా
G.W.O.P.No. 50/2022
In the matter of Minors:
1) Gollu Shriya Tejasvi, DOB: 22-10-2014
2) Gollu Shrivani, DOB: 11-02-2018
Between:
Sri Gollu Vinay Kumar
@ Vinay Kumar G.A. ... Petitioner
And

01/03/2023. EENADU.

# కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ

ఉంగుటూరు: నారాయణపురం ఎస్ఎఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎకో క్లబ్, ఎన్ఎస్ ఎస్ విభాగం, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

• ఉంగుటూరు : నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం నో ప్లాస్టిక్ నినాదంతో విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఎకో క్లబ్ హెల్త్ అండ్ హైజీన్ క్లబ్ కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు చెత్త, చెదారాన్ని తొలగించారు.

సాక్షి

తాడేపల్లిగూడెం, మంగళవారం, 1, ఆగస్టు, 2023



# విద్యార్థుల క్షేత్ర పర్యటన

ఉంగుటూరు: నారాయణపురం ఎస్ఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం ఉంగుటూరులోని ఆర్నోవా పాలిమర్స్, ఆర్నోవా ఫిషరీష్ ఎక్స్‌పోర్టు పరిశ్రమను తిలకించారు. ధర్మాకోల్ తయారీ విధానాన్ని అధ్యయనం చేశారు. ఉంగుటూరులో ఎర్రచందనం వృక్షాలను పరిశీలించారు. వెంకటేశ్వరరెడ్డి, ఆయేషా గైడుగా వ్యవహరించారు. బీఏ, బీకాం మొదటి సంవత్సరం విద్యార్థులు జీలకర్రగూడెం బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించారు. వీరికి అధ్యాపకులు ఉమాశంకర్, పి.భాస్కరావు, లావణ్య, పార్వతి, నిర్మలా జ్యోతి గైడులుగా వ్యవహరించారు.

● ఉంగుటూరు మండలంలోని నారాయణపురం డిగ్రీకళాశాల. విద్యార్థులు సోమవారం పాలిమర్స్ కంపెనీని సందర్శించారు. థర్మాకోల్ తయారీ విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ANDHRA JYOTI 28/2/2024.

## డిగ్రీ కళాశాలలో ల్యాబ్ టు స్కూల్

ఉంగుటూరు, ఫిబ్రవరి 27: విద్యార్థులకు సైన్స్ ప్రదర్శనలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ల్యాబ్ టు స్కూల్ సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం లీలా కుమారి అన్నారు. నారాయణపురం డిగ్రీ కళాశాలలో భౌతిక, రసాయన, జంతు, గణిత శాస్త్రంలో పలు ప్రయోగాలను పాఠశాల విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ టీకే.విశ్వేశ్వరరావు విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. అధ్యాపకులు కొండా రవి, పుట్లా బాబూరావు, బి.వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను పరిశీలించారు.




ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రయోగం

EENADU 28/2/2024.

## 'ప్రయోగశాల నుంచి పాఠశాల'

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక, రసాయన, గణిత శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రయోగశాల నుంచి పాఠశాల (ల్యాబ్ టు స్కూల్) కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాలను స్థానిక జడ్పీ పాఠశాలలో ప్రదర్శించారు. వాటి పనితీరును డిగ్రీ విద్యార్థులు వివరించారు. రాచూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్సు డే అక్షరాల ఆకృతిలో ఒదిగారు.




ఉంగుటూరులో ప్రాజెక్టు నమూనాల ప్రదర్శన


మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారి కోర్టులో

**O.S.No.163/2012**

బిట్వీన్

శ్రీ కాళ్ళకూరి మెహర్‌బాబా ...... వాది

మరియు

శ్రీమతి పోగిరెడ్డి సుజాత వగైరా .... ప్రతివాదులు

పై నెంబరు దావాలో

6వ ప్రతివాది : శ్రీమతి కాళ్ళకూరి వేషు W/o. (లేటు) దుర్గారావు, 7వప్రతివాది:కాళ్ళకూరిరామభద్ర S/o. (లేటు) దుర్గారావు ,8వ ప్రతివాది: కాళ్ళకూరి గౌతమి D/o (లేటు) దుర్గారావు,

R/o. డోరు నెం.23ఎ-6-7,C/o.గోపికృష్ణ పేపర్ పబ్లికేషన్స్, శంకర్ మఠం రోడ్డు , రామచంద్రరావు పేట ఏలూరు వారలకు దావా సమన్సు అమలు కొరకు ది. 27.03.2024 వ తేదికి వాయిదా అయివున్నది.

# పాఠశాలలో ల్యాబ్ టు స్కూల్ కార్యక్రమం




**ల్యాబ్ టు స్కూలు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు**

ఉంగుటూరు: స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులకు ల్యాబ్ టు స్కూలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యం వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హెచ్ఎం లీలా కుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తి, అభిరుచి కలగడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల సైన్సు పట్ల విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందన్నారు. భౌతిక , రసాయన, జంతు, గణిత శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ బాబూరావు, బి.రాజ, డాక్టర్ కొండా రవి పాల్గొన్నారు.

SAKSHI 28/2/2024.